**విలేఖరులు కావలెను**

ప‌త్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 193 | గురువారం, ఫిబ్రవరి 13, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




## తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ

### తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం



# మరో విడత కులగణన సర్వే నిర్వహణకు సర్కారు నిర్ణయం

- బీసీలకు 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటన
- అసెంబ్లీలో, పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదానికి సమయం పట్టే చాన్స్
- అప్పటివరకు ఎన్నికలు జరిగే అవకాశం లేనట్టే
- మే లేదా జూన్‌లో ఒకేసారి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించవచ్చనే అంచనా
- సీఎం రేవంత్ ఆధ్వర్యంలో 'స్థానిక' ఎన్నికలపై చర్చ
- తమిళనాడు తరహాలో తెలంగాణలోనూ రిజర్వేషన్లు పెంచేలా కేంద్రాన్ని కోరాలని నిర్ణయం!

హైదరాబాద్: రాష్ట్రంలో 'స్థానిక' ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు. వారంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చేస్తుందని, బీసీ రిజర్వేషన్లు ఖరారు కావడమే తరువాయి అన్నంతగా నెలకొన్న ఉత్కంఠ ఒక్కసారిగా చల్లారిపోయింది. రాష్ట్రంలో మరో విడత కులగణన సర్వే నిర్వహణకు సర్కారు నిర్ణయించడం, బీసీలకు 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని భావించడమే దీనికి కారణం. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో, పార్లమెంటులో బిల్లు ఆమోదానికి సమయం పట్టే అవకాశం ఉందని, దీనితో మే లేదా జూన్ నాటికి 'స్థానిక'ఎన్నికలు జరగవచ్చని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

**మరో విడత కులగణన సర్వే..**

రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేలో పాల్గొనని 3.1 శాతం (దాదాపు 16 లక్షల మంది) వివరాల నమోదు కోసం మరో విడత సర్వే నిర్వహించాలని నిర్ణయించామని సీఎం రేవంత్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాకు చెప్పారు. ఆ సర్వే తర్వాత

(మిగతా 2వ పేజీలో)




# నా మాటే శాసనం అని ప్రవర్తిస్తున్న వైస్ ఛాన్సలర్ & ఇన్చార్జి రిజిస్టర్?

- వైఎస్ఆర్ ఉద్యాన విశ్వావిద్యాలయం ఇంచార్జి వైస్ ఛాన్సలర్ మరియు ఇంచార్జి రిజిస్ట్రార్ అత్యుత్సహం..
- కొత్త కార్యాలయాలు ఏర్పాటు ప్రభుత్వం మంజూరు చేయకుండానే ఉద్యోగాలు సృష్టించడం...
- ఇంచార్జీలని మరచి.. పరిమితిదాటి.. విధానపరమైన నిర్ణయాలు...
- తప్పుల మీద తప్పులు చేస్తూ.. ఫోర్జరీ సంతకాలు, గవర్నమెంట్ డిసైడ్ చేయన పోస్టేని వీరే నిర్ణయించి దండుకోవడం?

అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ ఫిబ్రవరి 12 జనసముద్రం న్యూస్ : ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వావిద్యాలయం నుండి వేరు చేసి అప్పటి ప్రభుత్వం 2007 వ సంవత్సరంలో వై ఎస్ ఆర్ ఉద్యాన విశ్వావిద్యాలయం ఏర్పాటు చేసింది... అలాగే జి ఓ నెంబర్ 64 ప్రకారం కొత్త ఉద్యాన కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు మరియు పరిపాలనా భవనం ఏర్పాటు.. వాటికి సరిపడ ఉద్యోగాలు కూడా మంజూరు చేసింది, అయితే ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వావిద్యాలయంలో మొదటి నుండి జోనల్ విధానం మరియు ప్రతీ జోన్ కు అసోసియేట్ డైరెక్టర్ అఫ్ రీసెర్చ్ ఉంటారు, ఆయా జోన్ కు సంబందించిన అన్ని పరిశోధన కేంద్రాలు అసోసియేట్ డైరెక్టర్ అఫ్ రీసెర్చ్ పరిధిలో ఉంటాయి అయితే వై ఎస్ ఆర్ ఉద్యాన విశ్వావిద్యాలయం విషయానికి వచ్చేటప్పటికి ఇక్కడ జోనల్లో జోనల్ హెడ్ ఉంటారు కానీ జోనల్ హెడ్ కు కేవలం పర్యవేక్షణ తప్ప పరిపాలనా పరమైన ఎలాంటి అధికారాలు ఉండవు అంతేగాక ఒక స్థిరమైన ప్రాంతీయ కార్యాలయం ఉండదు జోన్లో ఎవరు సీనియర్ అయితే వారు జోనల్ హెడ్ అవుతారు ఆ హెడ్ ఎక్కడ పనిచేస్తుంటే అది జోనల్ ఆఫీస్ అవుతుంది. కానీ ప్రస్తుత ఇంచార్జి వైస్ ఛాన్సలర్ మరియు ఇంచార్జి రిజిస్ట్రార్ కొత్తగా మూడు ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా కేంద్రాలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అయితే కొత్తగా ఏర్పాటు చేసిన మూడు ప్రాంతీయ

(మిగతా 2వ పేజీలో)

# రాజ్యసభకు కమల్ హాసన్?



చెన్నై : సీనియర్ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారనే చర్చ తమిళనాట జోరుగా నడుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటించిన ఆయన.. డీఎంకే అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. ఆ ఎన్నికల్లో మొత్తం 39 సీట్లను కూటమి కైవసరం చేసుకుంది. దీంతో ఆయన్ను పెద్దల సభకు నామినేట్ చేయాలని డీఎంకే

(మిగతా 2వ పేజీలో)




## దక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన అనేది పూర్తిగా నా వ్యక్తిగత అంశం: పవన్ కల్యాణ్

దక్షిణాది రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాల సందర్శనకు బయల్దేరిన పవన్ కేరళలోని అగస్త్య ఆలయం సందర్శన తన తాజా పర్యటనకు రాజకీయాలతో సంబంధంలేదని స్పష్టీకరణ

## పలు జిల్లాల్లో బర్డ్ ఫ్లూ ప్రమాద ఘంటికలు

# సీఎం చంద్రబాబు సమీక్ష

- ఏపీలోని పలు జిల్లాల్లో మృత్యువాత పడుతున్న కోళ్లు
- బర్డ్ ఫ్లూపై ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్న చంద్రబాబు
- ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం



పలు జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కారణంగా వేలాది కోళ్లు మృత్యువాత పడుతుండడం, జనాలు చికెన్ తినాలంటేనే హడలిపోయే పరిస్థితులు ఏర్పడడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. బర్డ్ ఫ్లూపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బర్డ్ ఫ్లూపై తప్పుడు ప్రచారం చేయొద్దని హెచ్చరించారు. 40 లక్షలకు పైగా కోళ్లు చనిపోయినట్టు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని అన్నారు. రాష్ట్రంలో 10 కోట్లకు పైగా కోళ్లు ఉంటే... 5.42 లక్షల కోళ్లు చనిపోయాయని అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు. భోపాల్ ల్యాబ్ నుంచి నివేదిక వచ్చాక పటిష్ట చర్యలు చేపట్టామని వారు వివరించారు. తక్కువ ఉష్ణోగ్రతల వల్ల బర్డ్ ఫ్లూ త్వరగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని... ఎండలు పెరిగే కొద్దీ వ్యాధి వ్యాపించడం తగ్గుతుందని తెలిపారు. పౌల్ట్రీ ల్లో సరైన పారిశుద్ధ్యం లేకపోవడం వల్ల వ్యాధి వచ్చిందని నిర్ధారించారు. అందుకు సీఎం చంద్రబాబు స్పందిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



# మరో విడత కులగణన సర్వే నిర్వహణకు సర్కారు నిర్ణయం

బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సాధిస్తామని తెలిపారు. తద్వారా 'స్థానిక'ఎన్నికలను వాయిదా వేస్తున్నట్టు పరోక్షంగానే బయటపెట్టారనే చర్చ జరుగుతోంది. ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడినట్టేనని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదించి పార్లమెంట్‌కు పంపడం, అక్కడ ఆమోదం పొందడానికి సమయం పట్టే అవకాశం ఉండటంతో.. రాష్ట్రంలో రిజర్వేషన్లు ఖరారు కాక స్థానిక ఎన్నికలు మరికొన్ని నెలలు వాయిదా పడవచ్చని రాజకీయవర్గాల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. పంచాయతీరాజ్, మున్సిపాలిటీల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించిందని, మే లేదా జూన్‌లో ఈ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

**వడివడిగా అడుగులు వేసినా..**

బీసీ డెడికేటెడ్ కమిషన్ వేగంగా అధ్యయనం పూర్తి చేసి సర్కారుకు నివేదిక అందజేయడం, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నివేదిక అందడం, కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ అంశాలపై అసెంబ్లీలో చర్చ వంటి పరిణామాలు వేగంగా జరిగిపోయాయి. అదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఈనెల 15వ తేదీలోగా వస్తుందని కొందరు మంత్రులు బహిరంగంగా ప్రకటించారు. ఎన్నికలకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖలు కసరత్తు చేపట్టాయి. సిబ్బందికి శిక్షణ, జిల్లా కలెక్టర్లకు ఓరియంటేషన్ కార్యక్రమాలు కూడా పూర్తి చేశారు. వారంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి.. ఈ నెలాఖరు లేదా మార్చి మొదటి వారంలోగా మండల, జిల్లా పరిషత్, ఆ తర్వాత వారం రోజుల వ్యవధి ఇచ్చి పంచాయతీ ఎన్నికలు నిర్వహించవచ్చని ప్రచారం జరిగింది. బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల బ్యాలెట్ పేపర్లపై 'నోటా' గుర్తు చేర్పు అంశంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం కూడా జరిగింది.

**ఎన్నికలపై భిన్నాభిప్రాయాల మధ్య**

స్థానిక సంస్థలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలా, వద్దా అన్న అంశంపై బుధవారం సీఎం ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగిందని తెలిసింది. తక్షణమే ఎన్నికలకు వెళ్లాలని కొందరు మంత్రులు ప్రతిపాదించగా.. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు తదితరులు రిజర్వేషన్లపై బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారని తెలిసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై చట్టబద్ధత కల్పించే దిశగా ముందుకెళ్లాలని వారు స్పష్టం చేశారని సమాచారం. స్థానిక సంస్థలకే కాకుండా విద్య, ఉద్యోగపరంగా కూడా బీసీలకు తగిన రిజర్వేషన్లను కల్పించాలని వారు అభిప్రాయపడ్డారని తెలిసింది. మరోవైపు వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుంటే కేంద్రం నుంచి అందాల్సిన విధులు రావని.. వీలైనంత త్వరగా నిర్వహించాలని కొందరు మంత్రులు సూచించారని సమాచారం. అయితే ఈ అంశం చాలా సున్నితమైనదని.. బీసీల రిజర్వేషన్లు కీలకమని, ఈ విషయంలో విధుల కంటే కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధత ముఖ్యమని సీఎం రేవంత్‌తోపాటు మరికొందరు అభిప్రాయపడ్డారని తెలిసింది. ఈ క్రమంలో బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని, అసెంబ్లీలో బిల్లును ఆమోదించి, తమిళనాడు తరహాలో తొమ్మిదో షెడ్యూల్‌లో ఈ అంశాన్ని పొందుపరచాలని కేంద్రాన్ని కోరాలని నిర్ణయించారని సమాచారం.

# నా మాటే శాసనం అని ప్రవర్తిస్తున్న వైస్ ఛాన్సలర్ & ఇన్చార్జి రిజిస్టర్?

ఉద్యాన పరిశోధనా కేంద్రాలలో కొత్తగా ఉద్యోగాలను కూడా సృష్టించారు అందులో ప్రతీ ప్రాంతీయ కార్యాలయంలో ఒక పరిపాలనా అధికారి ఒక సూపరింటెండెంట్ ఒక ఆర్టిస్ట్ కమ్ ఫోటోగ్రాఫర్ మరియు ఇతర మొత్తం 11 నాన్ టీచింగ్ ఉద్యోగాలు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఆ ఉత్తర్వులలో వారి జీతాలు రాష్ట్ర బడ్జెట్ (రెవిన్యూ) నుండి చెల్లించాలని మరియు పరిపాలనా అధికారి పోస్ట్ ప్రభుత్వం నుండి మంజూరు కాలేదని పరిపాలనా అధికారి నియామకం అయినప్పుడు విశ్వావిద్యాలయానికి తెలపాలని అప్పుడు పరిపాలనా అధికారి జీతం ఎలా చెల్లించాలో చెప్పబడుతుందని వివరించారు.ప్రభుత్వం మంజూరు చెయ్యకుండానే మూడు మూడు ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా కేంద్రాలకు మూడు పరిపాలనా అధికారి మూడు సూపరింటెండెంట్ మూడు ఆర్టిస్ట్ కమ్ ఫోటోగ్రాఫర్ మరియు ఇతర నాన్ టీచింగ్ కు సంబందించిన పోస్టు సృష్టించి కేటాయించారు. అసలు లేని పోస్టులను ప్రభుత్వం మంజూరు చెయ్యకుండా ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అనుమతి లేకుండా ఎలా కేటాయించారో తెలియట్లేదు. పూర్తిస్తాయి వైస్ ఛాన్సలర్ నియమించబడకముందే ఇంచార్జి వైస్ ఛాన్సలర్ మరియు ఇంచార్జి రిజిస్ట్రార్ ఇలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం లేదు. అంతేగాకుండా ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఎలాంటి నోటిఫికెషన్లు ఇవ్వరాదని తెలిసింది తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర వేటరినరీ యూనివర్సిటీ లో ఇంచార్జి వైస్ ఛాన్సలర్ టీచింగ్ స్టాఫ్ కు సంబందించిన కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీం కింద నోటిఫికేషన్ ఇవ్వగా దాన్ని సవాలు చేస్తూ కోర్టు నందు కేస్ నడుస్తుంది అలాంటిది ఉద్యాన విశ్వావిద్యాలయంలో ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఏకంగా ప్రభుత్వం నుండి ఎలాంటి పోస్టు మంజూరు కాకుండానే కొత్త కార్యాలయాలకు పోస్టు కేటాయించడం ఆశ్చర్యంగా ఉంది. కొత్తగా కార్యాలయాలు ఏర్పాటు చెయ్యాలన్నా లేని అధికారాలు కల్పించాలన్న పూర్తిస్తాయి వైస్ ఛాన్సలర్ ఉండాలి, అన్ని విధానపరమైన నిర్ణయాలు బోర్డు నందు ఆమోదం పొందడం తప్పనిసరి. ప్రభుత్వం మంజూరు చెయ్యకుండానే కొత్త ఉద్యోగాలు సృష్టించే అధికారం ఇంచార్జి వైస్ ఛాన్సలర్ కు ఇంచార్జి రిజిస్ట్రార్ కు లేదు. అంతేగాకుండా కొత్తగా ఏర్పాటు చేస్తున్న ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా కేంద్రాలకు మూడు పరిపాలనా అధికారి పోస్ట్ కేటాయింపు 26-11-2024 తేదీన జరిగిన 65వ విశ్వావిద్యాలయం బోర్డు నందు తీర్మానం జరగలేదని తెలిసింది. బోర్డు నందు తీర్మానం జరగకుండానే బోర్డు నందు తీర్మానం జరిగినట్లు ఉత్తర్వులందు కనబరచడం చర్చంసనియామయ్యింది. పూర్తిస్తాయి వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ లేకుండా కొత్తగా కార్యాలయాలు ఏర్పాటు చెయ్యడం ప్రభుత్వ మంజూరు లేకుండా పోస్టు కేటాయించడం సరికాదు. కొందరు నాన్ టీచింగ్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి పదవులు కట్టబెట్టడానికి ఇంచార్జి వైస్ ఛాన్సలర్ మరియు ఇంచార్జి రిజిస్ట్రార్ ఇలాంటి లేని పోస్టు సృష్టిస్తున్నారు ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిసింది. అలాగే కొత్త రీజినల్ అకౌంట్స్ ఆఫీసులు కూడా ఏర్పాటు చేసి అక్కడ కూడా కొన్ని పోస్టు కేటాయిస్తూ నిర్ణయాలు తీసుకొంటున్నారని తెలిసింది. ఏదేమైనా ఇలాంటి నిర్ణయాలు ఎవరికి మేలు చెయ్యడానికి తీసుకున్నారో తెలల్సిఉంది.

# తెలంగాణ సచివాలయంలో ఊడిపడ్డ పెచ్చులు

హైదరాబాద్: తెలంగాణ సచివాలయ నిర్మాణంలో లోపాలు కలకలం రేపుతున్నాయి. పీవోపీ పార్టిషన్ స్వల్పంగా కూలింది. పెచ్చులు ఊడిపడ్డాయి. సీఎం ఛాంబర్ అంతస్తులో పెచ్చులు ఒక్కసారిగా ఊడిపడి.. రామగుండం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కారుపై పడ్డాయి. కారులో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పెచ్చులు ఊడిపడడంతో ఉద్యోగులు ఆందోళన చెందారు. పీఓపీ పెచ్చులు ఊడి పడటంతో అధికారులు, భద్రతా సిబ్బంది అప్రమత్తం అయ్యారు. ఇటీవలే కొత్తగా నిర్మించిన తెలంగాణ సచివాలయం పీఓపీ కూలడం చర్చనీయాంశంగా మారింది. సచివాలయ నిర్మాణ లోపాలపై చర్చ జరుగుతోంది.




**ఘటనపై స్పందించిన సచివాలయ నిర్మాణ సంస్థ**

సెక్రటేరియట్ పెచ్చులు ఊడిన ఘటనపై షాపూర్?జీ పల్లోంజీ నిర్మాణ సంస్థ స్పందించింది. రెగ్యులర్ డిపార్ట్‌మెంట్ పనుల్లో భాగంగా కేబుల్, లైటింగ్ కోసం పనులు చేపట్టినట్లు పేర్కొంది. నిర్మాణం ప్రాబ్లం కాదని.. అది కాంక్రీట్ వర్క్ కాదని తెలిపింది. స్ట్రక్చర్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని.. ఊడి పడింది జీఆర్‌సీ ఫ్రేం. ఇటీవల లైటింగ్ కోసం, కొత్త కేబుల్స్ కోసం జీఆర్ఎసీ డ్రిల్ చేస్తున్నారు.. దదీంతో జీఆర్‌సీ డ్యామేజ్ అవుతుంది. స్ట్రక్చర్ నిర్మాణం పూర్తయి రెండేళ్లు అవుతోంది. ఎలాంటి నాణ్యత లోపం లేదు. మేము ఘటనపై రివ్యూ చేస్తున్నామని ఆ సంస్థ వెల్లడించింది.



# హెచ్-1బీ వీసాదారులకు అలర్ట్!

వాషింగ్టన్ : 2025-26 ఆర్థిక సంవత్సరానికి హెచ్-1బీ వీసా క్యాప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జనవరి 7 నుంచి ప్రారంభమై మార్చి 24న ముగియనున్నట్లు యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ విభాగం అధికారికంగా ప్రకటించింది. భారత్ నుంచి ఎక్కువ డిమాండ్ ఉండే హెచ్-1బీ వీసా ఉద్యోగులకు ఆయా కంపెనీలు స్పాన్సర్ చేస్తుంటాయి. అందుకు అయ్యే ఈ-రిజిస్ట్రేషన్ ఛార్జీలు భారీ మొత్తంలో చెల్లించుకోవాల్సి ఉంది. ఉద్యోగికి ఏదైనా సంస్థ హెచ్-1బీ వీసా ఇచ్చేందుకు ఈ-రిజిస్ట్రేషన్ చేయాలంటే కంపెనీలు పది డాలర్లు చెల్లించాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఆ కంపెనీలే ఏకంగా ఏడాదికి 125 డాలర్ల రుసుము చెల్లించాల్సి వస్తుందని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి.

**హెచ్-1బీ రిజిస్ట్రేషన్**

గతేడా జోబైడెన్ ప్రభుత్వం బెనిఫిషియరీ సెంట్రిక్ సిస్టమ్‌ను ప్రారంభించింది. ఆ విధానం ఈ ఏడాది కొనసాగుతుంది. ఈ విధానంలో ప్రతి దరఖాస్తుదారుడి తరపున ఎన్ని రిజిస్ట్రేషన్లు చేసినా ఒక్కసారి మాత్రమే అతడి పేరు లాటరీలో నమోదవుతుంది.

# రాజ్యసభకు కమల్ హాసన్?

భావిస్తోందన్నది ఆ ప్రచార సారాంశం. ఈ ఏడాది జూన్‌లో రాజ్యసభ నుంచి ఆరు సీట్లు ఖాళీ కానున్నాయి. అయితే ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన కమల్‌ను రాజ్యసభకు పంపే యోచనలో డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ ఉన్నారట. తాజాగా.. బుధవారం తమిళనాడు మంత్రి పీకే శేఖర్‌బాబు కమల్ హాసన్ నివాసానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. మరోవైపు కమల్ పార్టీ మక్కల్ నీది మయ్యమ్(%వీచీవీ%) ప్రతినిధి మురళి అప్పాస్.. తమ పార్టీకి ఓ రాజ్యసభ సీటు దక్కబోతుందనే విషయాన్ని ధృవీకరించారు. అయితే అది ఎవరనేది పార్టీ అధ్యక్షుడు కమల్ హాసనే నిర్ణయిస్తారని తెలిపారాయన. శేఖర్‌బాబుతో కమల్ జరిపిన చర్చల సారాంశాన్ని ఆయన మీడియాకు వివరించేందుకు నిరాకరించారు. 2018, ఫిబ్రవరి 21వ తేదీన కమల్ హాసన్ ఎన్ఎంఎం పార్టీని మధురైలో స్థాపించారు. అప్పటి నుంచి ఏ ఎన్నికల్లోనూ ఆ పార్టీ ప్రభావం చూపెట్టలేకపోయింది. 2019 సార్వత్రిక ఆయన పార్టీ పోటీ చేసినప్పటికీ. ఆశించిన ఫలితం సాధించలేకపోయింది. అయితే.. ఓటు షేర్ మాత్రం 3.72 శాతం దక్కించుకుంది. మరీ ముఖ్యంగా చెన్నై, కోయంబత్తూరు, మధురైలో భారీగా ఓట్లు పడ్డాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఆ పార్టీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేసినా.. ఒక్క సీటు గెలవలేకపోయింది. కోయంబత్తూరులో పోటీ చేసిన కమల్.. బీజేపీ అభ్యర్థి వనతిశ్రీనివాసన్ చేతిలో 1,728 ఓట్ల మెజారిటీలోఓటమి పాలయ్యారు. 2022 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసినా.. 140 స్థానాలకు ఒక్కటి కూడా గెలవలేకపోయింది.



# దక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన అనేది పూర్తిగా నా వ్యక్తిగత అంశం: పవన్ కల్యాణ్

## దక్షిణాది రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాల సందర్శనకు బయల్దేరిన పవన్

## కేరళలోని అగస్త్య ఆలయం సందర్శన

## తన తాజా పర్యటనకు రాజకీయాలతో సంబంధంలేదని స్పష్టీకరణ

ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దక్షిణాది రాష్ట్రాల్లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాల సందర్శనకు బయల్దేరిన సంగతి తెలిసిందే. ఈ ఉదయం కేరళలోని చొట్టనిక్కరలో ఉన్న అగస్త్య ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన అనేది పూర్తిగా తన వ్యక్తిగత అంశం అని స్పష్టం చేశారు. తన తాజా పర్యటనకు, రాజకీయాలకు సంబంధం లేదని అన్నారు. ఇది వ్యక్తిగత పర్యటన అని, నాలుగున్నరేళ్ల కిందట చెల్లించుకోవాల్సిన మొక్కుల కోసం ఈ పుణ్యక్షేత్రాల సందర్శనకు వచ్చానని పవన్ కల్యాణ్ వెల్లడించారు. తన ఆరోగ్యం సహకరించకున్నా వచ్చానని తెలిపారు. కాగా, ఈ ఆధ్యాత్మిక పర్యటనలో పవన్ వెంట ఆయన తనయుడు అకిరా నందన్, సన్నిహితుడు, టీటీడీ బోర్డు మెంబర్ ఆనంద్ సాయి కూడా ఉన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలకలం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. బర్డ్ ఫ్లూ వచ్చిన కోళ్లను తాకవద్దని నిర్వాహకులకు సూచిస్తూనే.. సరిహద్దుల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి కోళ్ల దిగుమతులపై నిఘా పెట్టింది. తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ వణికిస్తోంది. బర్డ్ ఫ్లూ భయంతో ఇప్పటికే చికెన్ అమ్మకాలు భారీ పడిపోయాయి. ఇదే సమయంలో చికెన్ రేట్లు కూడా తగ్గిపోయాయి. మరోవైపు.. ఏపీ నుంచి కోళ్లతో వస్తున్న వాహనాలను అధికారులు వెనక్కి తిప్పి పంపుతున్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో పశుసంవర్ధకశాఖ చెక్ పోస్టులు ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 24 చెక్ పోస్టులను ప్రారంభించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేయగా.. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సరిహద్దుల్లో ఎనిమిది, ఖమ్మం, ములుగు, సంగారెడ్డి జిల్లాల్లో మరో 21 చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో ఇతర రాష్ట్రాల కోళ్లు, గుడ్ల వాహనాలను అడ్డుకుంటున్నారు.

**కరీంనగర్ జిల్లాలో బర్డ్ ఫ్లూ భయం..**

ఇదిలా ఉండగా.. బర్డ్ ఫ్లూ వ్యాప్తిపై హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేశారు అధికారులు. హైదరాబాద్‌లోని పశుసంవర్ధకశాఖ డైరెక్టరేట్లో 040-23314876 నంబర్ కాల్ చేయాలని సూచించారు. కోళ్లలో అసాధారణ మరణాలు, ఏమైనా వ్యాధి లక్షణాలుంటే ఈ హెల్ప్ లైన్‌లకు సమాచారం ఇవ్వాలని జిల్లాల పశువైద్యాధికారులకు తెలిపారు. ఇక, బర్డ్ ఫ్లూ కారణంగా తెలుగు రాష్ట్రా?ల్లో పౌల్ట్రీ వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాతపడుతున్న నేపథ్యంలో భారీ నష్టాలు వచ్చాయని ఆవేదన చెందుతున్నారు.

**చెక్‌పోస్టులు ఇలా..**

ఏపీ నుంచి తెలంగాణలోకి కోళ్లు రాకుండా అడ్డుకునేందుకు రాష్ట్ర సరిహద్దు అయిన కోదాడ మండలం రామాపురం క్రాస్‌రోడ్ వద్ద విజయవాడ %-% హైదరాబాద్ జాతీయ రహదారిపై చెక్ పోస్టు ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి ఏపీ వైపు నుంచి కోళ్లతో వస్తున్న డీసీఎంను వెనక్కి పంపినట్టు కోదాడ మండల పశువైద్యాధికారి మధు తెలిపారు. ఖమ్మం జిల్లా సరిహద్దుగా ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఏపీ%-%ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేస్తూ కోళ్లు దిగుమతి కాకుండా అడ్డుకుంటున్నారు. ఏపీ సరిహద్దుల్లో ఉన్న కోళ్ల పరిశ్రమల నిర్వాహకులు, పోలీసు, రెవెన్యూ, ఫారెస్ట్ తదితర శాఖల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహిస్తున్నామని ఖమ్మం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.వెంకటనారాయణ, వెల్లడించారు. నిజామాబాద్ జిల్లాకు మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న సాలూర, కందకుర్తిచెక్ పోస్టుల వద్ద పశుసంవర్ధక, పోలీసు శాఖలు కలిసి వాహనాలను తనిఖీ చేస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి నిజామాబాద్‌లోకి కోళ్లతో పాటు ఏ జీవాలను కూడా రవాణా చేయకుండా నిరోధిస్తున్నారు.

## చిన్న సహాయం చారిటబుల్ ట్రస్ట్ అద్భుత అన్నదానం

## - చెర్మన్: డాక్టర్ జి. సుబ్రహ్మణ్యం రాజు



ఓబులవారిపల్లి జన సముద్రంబీ న్యూస్ ఫిబ్రవరి 12 భారతదేశం,ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయతీ వాస్తవ్యులు చిన్న సహాయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ జి .సుబ్ర మణ్యం రాజు పెద్ద ఊరంపాడు–పాపిరెడ్డిపల్లి –రాళ్లచెరువు పల్లి మూడు ప్రధాన గ్రామాల మధ్యన అప్పారావు సర్కిల్ కాశి నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం రెండు రోజులు ప్రత్యేకంగా సందర్శించి వృద్ధులకు, దివ్యాంగులకు బాల బాలికలకు వృద్ధ మహిళలకు వృద్ధపురుషులకు మరియు ఒంటరి మహిళలకు మరియు పాదచారులకు బాటసారులకు 12– 0 2– 2025న అద్భుతమైన మహోన్నత అన్నదాన కార్యక్రమం జరిపించారు చిన్న సహాయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం రాజు వారి చేతుల మీదుగా చిన్నారులకు వృద్ధ మహిళలకు వృద్ధపురుషులకు ప్రత్యేకంగా వడ్డించి గొప్ప మానవత్వం చాటుకున్నారు గత నాలుగు సంవత్సరాలుగా, ప్రతి సంవత్సరం మూడు దఫాలుగా అన్నదానం జరిపిస్తున్నారు. చిన్న సహాయం చారిటబుల్ ట్రస్ట్ దినదినాభివృద్ధి చెందాలని ప్రతి సంవత్సరం గత నాలుగు సంవత్సరాలు లాగా గడిచిన నాలుగు సంవత్సరాలు లాగా సంవత్సరములో నాలుగు పర్యాయాలు అన్నదానం జరిపిస్తూ అండగా నిలుస్తూ మానవత్వం చాటుకుంటున్న చిన్న సహాయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జి సుబ్రహ్మణ్యం రాజు గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు పేరుపేరునా తెలిపారు.



## ఆంధ్ర రాష్ట్ర గౌరవ రత్న అవార్డును అందుకున్న శిరిడి సాయి జూనియర్ కాలేజీ కరస్పాండెంట్.. “చంగల్ రాజు”

అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ ఫిబ్రవరి 12 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైల్వే కోడూరు పట్టణమునందు ప్రపంచ మానవ హక్కుల మండలి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్ మరియు ఆంధ్ర రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ రైల్వే కోడూరు గ్రామంలో శ్రీ శిరిడి సాయి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ చంగల్ రాజు విద్యా పరంగా గాని పిల్లల పట్ల క్రమశిక్షణ గాని రైల్వే కోడూరులో విద్యారంగంలో పేరు ప్రఖ్యాతిగాంచిన విధముగా కళాశాలను నడిపిస్తున్న వారి తీరును గమనించి ప్రపంచ మానవ హక్కుల మండలి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్ మరియు ఆంధ్ర రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సయ్యద్ మెహతాజ్ బేగం మరియు అన్నమయ్య జిల్లా ఇన్చార్జి షేక్ మహమ్మద్ అజీమ్ మరియు షాహిద్ గార్ల వారిని సన్మానించి విద్యార్థుల సమక్షంలో చంగల్ రాజు ని అభినందిస్తూ ఆంధ్ర రాష్ట్ర గౌరవ రత్న అవార్డును అందించడం జరిగినది

### ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (రి నెం 1104 )

### జంగారెడ్డిగూడెం డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా యూనియన్ ఆవిర్భావ వేడుకలు





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 12

స్థానిక ఉప్పలపాడు విద్యుత్ ఉప కేంద్రం వద్ద జంగారెడ్డిగూడెం నలుమూలల నుంచి వచ్చిన 1104 సంఘ సభ్యుల సాక్షిగా యూనియన్ పతాక ఆవిష్కరణ డివిజన్ అధ్యక్షుడు వి ఈ సుబ్రహ్మణ్యం చేత జరుపబడింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో 1104 యూనియన్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం గా లేకుండా కార్మికుల చేత విద్యుత్ రంగం లో అతి పెద్ద సంఘటిత శక్తిగా 75 సంవత్సరాలుగా నడుపబడటం సంఘ సభ్యులు గర్వించదగ్గ విషయం అని డివిజన్ కార్యదర్శి సి హెచ్ రాజు తెలిపారు. కార్మిక ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తున్న ఒకే ఒక్క సంఘం 1104 అని వక్తలు అభిప్రాయ పడ్డారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐకమత్యం గా కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ శాఖ సహాయ కార్యదర్శి డి.నాగరాజు , డివిజన్ సహాయక అధ్యక్షుడు ఏ మురళి , వై విజయ్ భాస్కర్ మరియు పెద్ద సంఖ్యలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు



## రెవిన్యూ సదస్సులో భాగంగా వచ్చిన అర్జీలను పరిష్కరించినవి ఇన్ని పరిష్కరించవలసినవి ఎన్ని తనిఖీ చేసిన అధికారులు

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

ప్రకాశం జిల్లా దొనకొండ లో స్పెషల్ ఆఫీసర్ దర్శి అసెంబ్లీ నియోజకవర్గ అధికారి ఎస్ జాన్సన్. ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్. దొనకొండలో మండల తాసిల్దార్ కార్యాలయం నందు మండల తాసిల్దార్ బి రమాదేవి మరియు రెవెన్యూ సిబ్బందిచే సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తదుపరి వచ్చిన అర్జీలను పరిష్కరించబడిన అర్జీలను స్వయంగా వారికి ఫోన్ చేసి వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా 674 అర్జీలు రాగా పరిష్కరించగలిగినవి 177 అని రెండు అర్జీలు పెండింగ్లో ఉన్నాయని ఆయన తెలిపారు ప్రభుత్వ భూమి ఉన్నందువలన కొన్ని అర్జీలు పరిష్కరించలేదని రెవెన్యూ సదస్సులో దాదాపుగా పరిష్కరించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల తాసిల్దార్ బి రమాదేవి. డిప్యూటీ తాసిల్దార్. ఆర్ ఐ వీఆర్వోలు రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# ఎస్టిపిపి లో ఇతర రాష్ట్రాల వ్యక్తులకు ఉద్యోగాలు ఇస్తున్న పవర్ మెక్ యాజమాన్యం

### పట్టించుకోని సింగరేణి యాజమాన్యం

### ఆరోపించిన ఎస్టిపిపి హెచ్ఎమ్ఎస్ యూనియన్ నాయకులు

### జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ లో అమలు కానీ చట్టాలు

### పవర్ ప్లాంట్ లో అజమాయిషి చలాయిస్తున్న ప్రైవేట్ కంపెనీ




జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 12:మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోని పవర్ మెక్ కంపెనీ కి సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్వహణ భాద్యతలు కాంట్రాక్టు లెక్కన అప్పగించగా ప్లాంట్ భునిర్వాసితులకు ,ప్రభావిత గ్రామాల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా బయట రాష్ట్రాల వ్యక్తులకు ఉద్యోగాలు ఇస్తున్నారని,సింగరేణి యాజమాన్యం చూసి చూడనట్టు వ్యవహరిస్తుందని ఎస్టిపిపి హెచ్ ఎం ఎస్ యూనియన్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా హెచ్ ఎమ్ ఎస్ యూనియన్ నాయకులు మాట్లాడుతూఫైర్ డిపార్ట్మెంట్ లో ఇతర విభాగంలో ఇతర రాష్ట్రాల వ్యక్తుల్ని తీసుకుంటున్నప్పటికి సింగరేణి యాజమాన్యం చూసి చడనట్టు ఉండడం ఏమిటనీ, స్థానికులకు జిల్లా పరిధి లో జీవో ఉంది. సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగ అవ కాశాలు భూ నిర్వాసితులకు, ప్రభావిత గ్రామ ప్రజలకు మాత్రమే ఇవ్వాలని,జిల్లా పరిధి స్థానికులకు సింగరేణిలో జోనల్ గా ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే . అయినప్పటికీ జీవోను విస్మరించి ఇతర రాష్ట్రాల నుంచి తీసుకురావడం, ఇక్కడి వారికి అవకాశాలు లేకుండా పవర్ మెక్ యాజమాన్యం చేస్తుందని చెప్పారు. అధికారుల చుట్టాలకు, హెచ్ఓడీలకు సంబంధించిన చుట్టాల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు పవర్ మెక్ కంపెనీ కల్పించు కుంటుందని ,వెంటనే తీసుకున్న వారిని తీసివేయాలనీ తెలిపారు. స్థానికులకు ఉద్యోగ అవ కాశాలు ఇవ్వాలి. లేనిపక్షంలో కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్ ఎమ్ ఎస్ యూనియన్ తరపున హెచ్చరిస్తున్నామని అన్నారు.సింగరేణి యాజమాన్యం ప్రభావిత గ్రామ ప్రజల నుంచి విన తులు స్వీకరిస్తున్నట్టు బుధవారం, మంగళవారం వినతుల స్వీకరణ అని తెలియజేసి నప్పటికీ వినతులు గాలికే వెళుతున్నాయని,ఉద్యోగ అవకాశాలు ఇతర రాష్ట్రాలకు వెళు తున్నాయనీ, వెంటనే తీసుకున్న వారిని తీసివేయవలసిందే అని, రేపటిలోగా తీసివేయకపోతే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని, సింగరేణి యాజమాన్యం స్పందించి తగు చర్య తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ విక్రమ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ సాయి కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి, చిప్పకుర్తి సంపత్ ,రిక్కుల నరసింహారెడ్డి పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జూలకంటి నీ కలిసిన నూతన బార్ అసోసియేషన్ సభ్యులు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 12, మాచర్ల.నూతనంగా ఏర్పడిన మాచర్ల బార్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని కలిసి బార్ కు అడ్వకేట్స్ కు అవసరమైన విషయముల గురించి చర్చించి ప్రభుత్వం నుండి అవసరమైన సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేస్తూ హామీ ఇచ్చారు.

## బాపట్ల నియోజకవర్గ బూత్ ఇన్చార్జర్ తో సమావేశమైన ఇన్చార్జ్ కె.యు.డీ.ఏ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి



ముక్కా వారి పల్లి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 12

ముక్కా రూపానంద రెడ్డి , ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల బాపట్ల ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో నియోజకవ్గంలోని 235 బూత్ ఇన్చార్జి లతో నిర్వహించిన సమావేశంబాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గారితో కలసి సలహాలు సూచనలు మార్గనిర్దేశం చేసిన ముక్కా రూపానంద రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు హేమలత రాజశేఖర్ మరియు తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గంలోని అన్ని బూత్ ఇన్చార్జిలు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు







## గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల పై రిటర్నింగ్ ఆఫీసర్లకు శిక్షణ

జనసముద్రం న్యూస్ : ఫిబ్రవరి 12 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం హైదరాబాద్ వారి సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలోని 266 గ్రామ పంచాయతీల సర్పంచ్ , ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ల 2 వ సాధారణ ఎన్నికలు 2025 నిర్వహించుటకు గాను పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్లో ఎంపీటీసీ జెడ్పిటిసి గ్రామపంచాయతీ రిటర్నింగ్ ఆఫీసర్లకు స్టేజి వన్ , స్టేజ్ టు రిటర్నింగ్ ఆఫీసర్లకు ఎలక్షన్ పైన ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు ఎంపీఒ లు జడ్పిటిసికి జిల్లా అధికారులు రిటర్నింగ్ అధికారులు పాల్గొనడం జరిగింది. ఇట్టి సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ ) వేణు , డిపిఓ వీర బుచ్చయ్య , డీఈవో మాధవి జిల్లాలోని ఎంపీడీవోలు ఎంపీఒ లు, ట్రైనింగ్ శిక్షకులు పాల్గొన్నారు.



## ఓడితల ప్రణవ్ ని కలిసిన ఊల్లెంగుల యాదగిరి మరియు ఇనుగాల శ్రీనివాస్.

జనసముద్రం న్యూస్ హన్మకొండ ఫిబ్రవరి12: హుజురాబాద్ ఇన్చార్జి ఓడితల ప్రణవ్ ని,ఏఐసీసీ నేషనల్ జాయింట్ కోఆర్డినేటర్ ఇంచార్జ్ మధ్యప్రదేశ్ ఓ బి సి ఇంచార్జ్ ఊల్లెంగుల యాదగిరి మరియు ఇనుగాల శ్రీనివాస్ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ హుజురాబాద్ కాన్స్టెన్సీ డెవలప్మెంట్ గురించి డిస్కస్ మరియు స్థానిక సంస్థలు ఎంపీటీసీ జడ్పిటిసి గురించి డిస్కస్ చేయడం జరిగింది



## లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలి

## రిటైర్డ్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రావూరి రాజు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, బుధవారం, ఫిబ్రవరి 12:– మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోవిందాపురం నందు తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై రావూరి రాజు అవగాహన కలిపించినారు. పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు, విద్య అవకాశాలు, ప్రభుత్వ పాటశాలలో చదివే విద్యార్థులకు ఏటువంటి కళాశాలలో ఏ ఏ కోర్సులు ఉంటాయో తెలిపినారు. అనంతరం మోటివేషనల్ స్పీకర్స్ కోట కిషోర్, పంజి జైపాల్ పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవలంభించలిసిన పద్దతులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గొప్పతనం వంటి అంశాలు పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కందళా ప్రభావతి మాట్లాడుతూ... పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థి కి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురించి తెలియచేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంది అని తెలిపినారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రావూరి రాజు ని పాఠశాల ఉపాధ్యాయ్నులు శాలువా తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏర్రమల బాలస్వామి, రమాదేవి, రమణమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.



## కాలుష్య నియంత్రణకు మొక్కలు నాటాలి

## లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ డి. కోటేశ్వరరావు

వెల్దండ,ఫిబ్రవరి,13(జనసముద్రం న్యూస్)

కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని పర్యావరణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు పాటుపడాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ డి. కోటేశ్వరరావు అన్నారు. బుధవారం వెల్దండ మండల సమీపంలో యెన్నం ఆస్పత్రి ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని నాటిన ప్రతి మొక్కను నీరు పోసి పెంచి వాటి సంరక్షణ కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్సిఎఫ్ కోఆర్డినేటర్ లయన్ జి. చెన్న కిషన్ రెడ్డి, జోన్ చైర్మన్ సంపత్ జనార్దన్ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి దోనాదుల మహేష్, కోశాధికారి గుజ్జరి నరసింహ, జిల్లా చైర్మన్ జూలూరి రమేష్, ఓంకారం, జూలూరు లింగయ్య, సునంద, రీజియన్ చైర్మన్ తిప్ప శ్రీను, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్లు నటరాజ్ యాదయ్య, ఎం. చంద్రశేఖర్, కండే సత్యం, అంజిరెడ్డి, మదన్, లయన్స్ క్లబ్ క్యాబినెట్ సెక్రెటరీ సత్యనారాయణ, సెకండ్ వైస్ గవర్నర్ సురేష్ జిగ్ నాని, పి ఆర్ ఓ పాషా లయన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మహదేవ్ స్వీట్ హౌస్ ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్.

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు

### కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 12 మహాబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో మున్సిపాలిటీలోని పొట్టి శ్రీరాములు సెంటర్ లో శ్రీ మహదేవ్ స్వీట్ హౌస్, టిఫిన్ సెంటర్ ను మంగళవారం కేసముద్రం మండల మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా నాణ్యమైన రుచికరమైన స్వీట్ లను అందించాలన్నారు.ఉప్పరపల్లి రోడ్ లో ఏర్పాటు చేసిన ఈ స్వీట్ హౌస్ ను మండల ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గూగులోత్ వీరు నాయక్,ఎండి అయూబ్ ఖాన్,నర్సింగం వేంకటేశ్వర్లు, మహేశ్వరచారి, బండారు గోపీనాథ్,నవాజ్ కిరణ్,తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు...



## శ్రీ లింగమంతుల స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే డా" ముఖ్య మురళి నాయక్

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 12

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో ఉన్న కోమటిపల్లి గ్రామంలో యాదవుల కులదైవమైన శ్రీ లింగమంతుల స్వామి వారి జాతర జరుగుతుండగా యాదవుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మురళి నాయక్ కోమటిపల్లి గ్రామంలోని శ్రీ లింగమంతుల స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు వెంట కొమటిపల్లి గ్రామ యాదవ కులస్తులు ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షుడు కురెల్లి సతీష్, కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,బండారు దయాకర్ , కోటిపల్లి గ్రామ కోమటీపల్లి గ్రామపార్టీ అధ్యక్షులు , కేసముద్రం ,ఇనుగుర్తి మండల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు



## శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు గోలి పింగల్ రెడ్డి ని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.12)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా (అక్కన్న మాదన్న) శ్రీ వేణుగోపాల స్వామి మరియు ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో జరుగు బ్రహ్మోత్సవాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డికి ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి,మాజీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్,గ్రామ పెద్దలు ఆకుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ వేణుగోపాల్,ధర్మకర్తలు దండెం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## బియన్ తిమ్మాపురం భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి -గూడూరు నారాయణ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.12)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా బియన్ తిమ్మాపురం గ్రామ భూ నిర్వాసితులతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి ఇండ్ల నష్టపరిహారం విషయంలో అదనపు కలెక్టర్ వీరరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ అక్కడ ఇండ్లు శిధిలవస్తకు వచ్చి కూలిపోయే స్థితికి వచ్చాయి.ప్రాజెక్టులో నీరు వచ్చి క్రిమి క్రిటకాలు ఇండ్లలోకి వస్తున్నాయి అక్కడి ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నారన్నారు.ఇండ్ల నష్టపరిహారం వచ్చి 3 నెలలు అవుతొంది గ్రామస్తులకు ఎందుకు ఇవ్వట్లేదని ఎందుకు కాలయాపన చేస్తున్నారని అన్నారు.అదనపు కలెక్టర్ స్పందించి గ్రామస్థులకు ఇచ్చే డబ్బులు ఏక్కడ పోలేదని వారికి త్వరలో గ్రామంలో గ్రామ సభ పెట్టి వారి ఖాతాలలో జమ చేస్తామని హామి ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వల్దాస్ రాజ్ కాళభైరవ,వలందాసు గండేయ్య, పిన్నం గణేష్,హరినాథ్,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 12

మహాబూబబాద్ జిల్లా లోప్రజలకు ఇచ్చిన హామీలను.వాగ్దానాలను.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని,6 గ్యారంటీలతోపాటు,ఏడవ హామీ ప్రజాస్వామిక హక్కులను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సామ పాపయ్యలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలల్లో ఆరు గ్యారంటీలతో పాటు మొత్తం 420 హామీలను ఇచ్చింది అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న ఇందులో ఒకటి అర వాగ్దానాలు తప్ప అత్యధికం అలాగే ఉన్నాయి. రైతులకు చేస్తానన్న రుణమాఫీ ఇంకా సగానికి సగం అమలు కాలేదు,రైతుబంధు ఎకరాకు 15000ఇస్తానని 12000 మాత్రమే ప్రకటించారు, ఆడిన మాట తప్పింద్రు రైతు భరోసా ఇప్పటికే ఒక పంట ఎగ్గొట్టారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థానంలో ఉచితంగా ఇస్తానని చెప్పిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సంవత్సరం దాటిన ఆచరణ రూపంలో రాలేదు,పోడుభూము లకు పట్టాలిస్తానని,ప్రభుత్వంఇప్పటికీ ఇవ్వలేదు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు,ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వాగ్దానాలను అమలు చేయలేదు.చేయూత పథకం ఇంకా ప్రారంభమే కాలేదు.ధరణి దోషులపై చర్యలు లేవు, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి లేదు విద్యా,వైద్య రంగాలలో ఏం మార్పు రాలేదుప్రజా పాలన అసలే లేదు,బుట్టకపు ఎన్కౌంటర్లు




యధావిధిగా కొనసాగుతున్నాయి పౌర ప్రజాస్వామ్య హక్కులు కాలరాయపడుతు న్నాయి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20వ తారీఖున హైదరాబాదులో ప్రజా ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించ తలపెట్టింది కావున అన్ని వర్గాల ప్రజలు ప్రజాసామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నాం.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్కే బాబు జంగిలి సోమనర్సన్న పిప్పాల సోమన్న నీలం భద్రయ్య కొప్పుల వరప్రసాద్ వేనేపల్లి సత్యం జక్కుల దిలీప్ వద్దుల సురేష్ కట్ల ఎల్లయ్య సుర బోయిన నరసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాఘ మాసంలో శుక్ల పక్షం పౌర్ణమి బుధవారం శ్రీ లక్ష్మీ సామెత - లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 12

మహబూబాబాద్ జిల్లా కేంద్రం కురవి మండలం నేరడ గ్రామం నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం పూర్వం నుండి ప్రతి సంవత్సరం మాఘ మాసం పౌర్ణమి రోజున గ్రామ పెద్దలు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున అందరు కలిసి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది.ఈ కార్యక్రమానికి గ్రామంలోని కల్యాణంలో కూర్చునే వారి ఇంటి నుండి డప్పు చప్పుళ్లతో మంగళ పూజా సామాగ్రి తీసుకెళ్తారు.అలానే ప్రతి సంవత్సరం మాఘమాసం రోజు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణానికి పూలమాలల బాల్నే మృత్యుంజయ - దేవకమ్మ గారల ఇంటి దగ్గర గ్రామ పెద్దలతో కలిసి తీసుకెళ్లడం జరుగుతుంది.ఈ అభిషేక కార్యక్రమాన్ని అర్చకులు సుధాకర్ శాస్త్రి రెండు జంటలు భూక్య దేవిసింగ్ - నీల వేణి, భూక్య భక్షీ - సరోజ దంపతులను పిటల పై కూర్చొ బెట్టి విగ్రహాలతో ఘనంగా స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ప్రతీ సంవత్సరం లానే దుకాణాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సుధాకర చారి,గ్రామ పెద్దలు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు కొలిపాక రాములు,అబ్బయ్య,ఆంజనేయులు దంపతులు,మదూరి వీరభద్రం,కొయ్యల సత్యం, నూకల వెంకయ్య,నూకల మల్లయ్య,కురవి ఆలయ పాలక చైర్మన్ కోర్ను రవీందర్ రెడ్డి దంపతులు,రాజేందర్ రెడ్డి,బాల్నే సుమన్,తిపిరి శెట్టి ప్రసన్న కుమార్ దంపతులు,రవి



కుమార్,ఇరుగు వెంకన్న,ప్రశాంత్,అనిల్ దంపతులు,భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి :

### ప్రజలే నా బలం....బలగం

### భారీగా కాంగ్రెస్ లో బిజేపి, బిఆర్ఎస్ నాయకులు చేరికలు

### ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 12ఉట్నూర్ : రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా కార్యకర్తలంతా కృషి చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం ఉట్నూర్ మండలంలోని దంతన్ పల్లి గ్రామంలో బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.అంతకు ముందు రమా సత్యనారాయణ స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని,ప్రత్యేక పూజలు చేశారు.ఈ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజాహితం కోసం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున బిజెపి, బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు.బిఆర్ఎస్ హయంలో 10 ఏళ్లు దగా పడ్డ



తెలంగాణ రాష్ట్రాన్ని పునర్ నిర్మించేందుకు ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పేద బిడ్డ అయిన తనను ఇందిరమ్మ ఇంటి నుండి అసెంబ్లీకి పంపిన ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు అన్ని వేళలా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తోందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసే దిశగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

### ఎముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి. 12)

జనసముద్రం న్యూస్ కీసరగుట్ట ప్రముఖ శైవ క్షేత్రమైన రామలింగేశ్వరస్వామి దేవస్థానం ఆలయ మహా మండపంలో జరిగే కీసరగుట్ట పాలకమండలిసభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లతో పాల్గొని రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం తటాకం నారాయణ శర్మ చైర్మన్ గా,ట్రస్టు బోర్డు సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఆలయ పండితులు వేదమంత్రాలతో వారిని ఆశీర్వదించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ దక్షిణ భారతవాణిలో ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో అన్ని కులాల,అన్ని మతాల దేవుళ్లను సమదృష్టితో చూసిన నాయకుడని కొనియాడారు.సభ్యులందరూ దేవాల





అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలోమేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## విజిబుల్ పోలీస్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.12)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మాధవరెడ్డి బ్రిడ్జి వద్ద విజిబుల్ పోలీస్ ఘట్కేసర్ ఎస్ హెచ్ ఓ సిఐ పరశురాం ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించినారు.టూవీలర్ వెళ్తున్న వారికి హెల్మెట్ తప్పనిసరి ధరించాలని లైసెన్స్,ఆర్ సి మొదలగు వాటిని పరిశీలించి త్రిబుల్ రైడింగ్ వారికి హెచ్చరిస్తూ లైసెన్స్ లేకుంటే హెల్మెట్ లేకుంటే ఫైన్ కట్టవలసి వస్తుంది అని తెలియజేసినారు.గూడ్స్ వాహ నాలను కూడా తనిఖీ చేసినారు.అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సింహులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హీరాసుక జయంతి

ఖానాపూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 12



ఉట్నూర్ మండల కేంద్రంలోని బుధవారం ఆదివాసి పురోహిత్ ప్రధాన్ సమాజ్ సంఘం ఆధ్వర్యంలో ధర్మ గురు హిరాసుక జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ హాజరయ్యారు. అనంతరం తమ సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రధాన్ పురోహిత్ సేవ సంఘము నాయకులు ఆత్రం లక్ష్మణ్. మడవి లక్ష్మణ్. మేస్రాం శేష్ నారాయణ. సిడం భీమ్ రావు. మేస్రాం గోవిందరావు. విశ్వనాథ్. పాండురంగ్. గోవింద్ రావ్. నగేష్. శ్రీనివాస్. కబీర్దాస్. కేశవరావు. నారాయణ.భీమ్ రావు. సోయం వినాయక రావు. టేకం హరిప్రసాద్. యోగానంద్. రజినీకాంత్. శివ చరణ్. కిషన్. నితిన్ దిగంబర్. తులసి రామ్. పాల్గొన్నారు.




## విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తాం,

జన సముద్రం న్యూస్, జైపూర్ ఫిబ్రవరి 12: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సి జి ఆర్ ఎఫ్-2) చైర్మన్ ఎరుకల నారాయణ, నెంబర్ (టెక్నికల్) సలంద్ర రామకృష్ణ, మెంబర్ (ఫైనాన్స్) మర్రిపల్లి రాజా గౌడ్ (సి జి ఆర్ ఎఫ్ మెంబర్) బుధవారం రోజున చెన్నూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో భీమారం, జైపూర్, కోటపల్లి, చెన్నూర్ మండలాల విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు కరెంటు సమస్యలపై ఫిర్యాదులు ఇచ్చారు, వీటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు, అనంతరం (సి జి ఆర్ ఎఫ్ 2) చైర్మన్ ఎరుకల నారాయణ మాట్లాడుతూ యాసంగిలో రైతులకు, వినియోగదారులకు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు కరెంట్ సప్లై లో ఎలాంటి సేవ లోపం ఉన్న రాతపూర్వకంగా తమకు ఫిర్యాదు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఇ వి గంగాధర్, డి ఈ ఎం ఎం కైసర్, ఏడి ఈ వేణుగోపాల్ పాల్గొన్నారు



## మానుకోట మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 12

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలవకుండా కుట్రలో భాగ బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి..మానుకోట బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ డిమాండ్కేంద్ర ప్రభుత్వం వీధి చిరు వ్యాపారుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ప్రధానమంత్రి స్వనిది పథకం లబ్ధి పొందిన లబ్ధిదారులకు ప్రధాని నరేంద్ర మోడీ నుంచి వచ్చిన సందేశం తో కూడిన లెటర్ కార్డులను మరియు ఐడి కార్డులను సంవత్సరాలు గడుస్తున్న లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా మున్సిపాలిటీ కార్యాలయంలో చెత్త చెదారంలో పడి వేసినట్టుగా పడి వేసిన మున్సిపాలిటీ మరియు మెప్మా అధికారులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తెలియవద్దని ఒక కుట్రలో భాగమే తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందిస్తూ బాధ్యులపై తగిన చర్యలు తీసుకొని మున్సిపల్ కమిషనర్ గాని సస్పెండ్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం...

# కీసర,చీర్యాలలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ

**ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**

**ప్రత్యేక అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ పట్టాలు పంపిణీ చేశారు**





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.12)జనసముద్రం న్యూస్ కీసర,చీర్యాల గ్రామాల్లో ఇందిరమ్మ హౌసింగ్ పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ డా.పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా మరియు టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కీసరలో 44,చీర్యాలలో 27 లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన అనంతరం డా.పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది.ఇందిరమ్మ హౌసింగ్ పథకం ద్వారా గృహరహితుల ఆశయాన్ని నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటోంది.పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బొమ్మలపల్లి చైర్మన్ నర్సింలు యాదవ్,కీసర మండల్ అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిసర ప్రాంత కోళ్లకు ఎలాంటి వ్యాధి సోకిన తప్పక స్పందించి జాగ్రత్త వహించాలి

## పశు వైద్యాధికారి డాక్టర్ కస్తూరిశ్రీకాంత్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 12 గ్రామాలలో కోళ్ల ఫామ్ లో ఇంటి పరిసరాలలో కోళ్లల్లకు ఏలాంటి వ్యాధులు సోకిన తప్పకుండా స్పందించి పశు వైద్యులకు వెంటనే స్పందించి తెలియజేయాలని జన్నారం మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిందని, తెలంగాణలో ఆ బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా, చికెన్ తినడంపై రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మేరకు డాక్టర్లు సూచనలు పాటించాలని ప్రభుత్వం కోరింది. బుధవారం ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలంలో కొన్ని కోళ్ల ఫారంలలో పెంపకంధారులకు వద్దకు మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ వెళ్లి కోళ్లను పరిశీలించడం జరిగింది బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి కోళ్ల ఫారం యజమానులకు అందులో పని చేసే కూలీలకు వ్యది గురించి వ్యాధి లక్షణాల గురించి ఎలాంటి సమాచారం ఉన్న తమకు అందించాలని పశు వైద్యాధికారి అధికారి శ్రీకాంత్ పలు సూచనలు తెలిపారు.సాధారణంగా ఈ వైరస్ సంచార పక్షులు, అడివిలో సంచరించే పక్షులు వలన సంభవిస్తుంది. వైరస్ వచ్చిన తర్వాత వేల సంఖ్యలో కోళ్ళులో లక్షణాలు ఏర్పడి ఒక పక్షి నుండి వేరోక పక్షికి ఇలా తొందరగా వ్యాప్తి చెంది అన్ని పక్షులకు వ్యాపిస్తుంది. ఒక ఫారంలో ఒకే తరహాగా పక్షులు కోళ్ళు చనిపోతే వెంటనే వాటిని మిగతా కోళ్ళకు దూరంగా ఉంచి, వాటిని చేతులతో పట్టుకోకుండా ఒక గోనే సంచి లాంటి వాటిలో వేసి ఊరికి దూరంగా తీసుకొళ్ళి ఒక్క గొయ్య తీసి సున్నం వేసి పూడ్చి పెట్టాలి. లేదంటే కాల్చివేయాలి, పై విధంగా చేయడం వలన మిగతా కోల్లను వైరస్ భారి నుండి రక్షించుకోవచ్చు, షెడ్ శుభ్రంగా ఉంచుకోవడం ముఖ్యమైనది.వైరస్ సోకిన కోళ్ళలో కళ్ళు, తల భాగం వాపురావడం, వాటిల్సీ, కోంప్స్ త్రిలు క్రింద మరియు పైన భాగంలో ఉండేవి. గులాభి, ఎరుపు రంగు నుండి నీలిరంళు, పసుపు రంగులోకి మారడం, కళ్ళలో నీళ్ళు రావడం, వావు లక్షణాలుగా ఉంటాయి. కాళ్ళపైన రక్తం రంగులో లక్షణాలు గమణించవచ్చు, కాళ్ళు, ముక్కు, నోటిలో నుండి నీరు కారడం వీటిప్రధాన లక్ష్మనాలు. వీటికి చికిత్స లేకపోవడం గ్రుడ్ల ఉత్పత్తి తగ్గుతుంది. ఈ వైరస్ చికిత్స వ్యాక్సిన్ వల్ల లభ్యత లేదు, లక్ష్మిణాలు వచ్చి చనిపోయిన కోడినుగ్రామాలకి దూరంగా తీసుకెళ్ళ గొయ్య తవ్వి పాతి పెట్టడం,లేదా కాల్చివేయగలిగాలి సరైన పద్దతిలో డా, సూచన మేర కోళ్ళులో ఎలాంటి లక్షణాలు, మరణాలు సంభవించిన







వెంటనే పసు వైద్యశాల డాక్టర్ కి లేదాపశువైద్య సిబ్బందినికి వెంటనే సంప్రదించాలి. చనిపోయిన కోళ్ళను తినడం ప్రమాదకరం. వైరస్ సోకని కోళ్ళను మరియు శుభ్రత కోడిగుడ్లని ఉగికించి తింటే మనుశులలోఎలాంటి ప్రమాదం ఉండదని జన్నారం మండల పశు వైద్యాధికారి డా, కస్తూరి శ్రీకాంత్ తెలిపారు.

# అద్దె భవనాల్లో సమస్యలతో కునారిలుతున్న మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి


## ఎంఏ ఇక్బాల్ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.12)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకులాన్ని ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన మైనార్టీ గురుకులాలు దశాబ్ద కాలం కావస్తున్నప్పటికీ నేడు ఇంకా అద్దె భవనాల్లో సమస్యలతో కునాల్లుతున్నాయని లక్షలాది రూపాయలు అద్దెలు చెల్లిస్తున్నప్పటికీ విద్యార్థుల సౌకర్యం కొరకు సొంత భవనాలు నిర్మించడంలో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తుంది అని అన్నారు.జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల భవనం ప్రహరీ గోడ లేకుండా పట్టణానికి దూరంగా ఉండడం వలన తల్లిదండ్రులు విద్యార్థులను చేర్పించడం కోసం వెనుకడుగు వేస్తున్నారని అన్నారు.జిల్లా అధికారులు గురుకులం,సంక్షేమ హాస్టల్లో జిల్లా స్థాయి అధికారులు నిద్ర చేయాలని మొక్కుబడి ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఆ హాస్టల్లో ఉన్న పరిస్థితులు అక్కడ సమస్యలను గుర్తించి జిల్లా కలెక్టర్ కి నివేదించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని ప్రస్తుత జిల్లా కేంద్రంలోని గురుకులం భవనంలో 352 మంది విద్యార్థులకు 16 బాత్రూంలు మాత్రమే ఉన్నాయని అవి కూడా మలవిసర్జన చేసే బాత్రూంలోనే స్నానం చేయవలసిన పరిస్థితులు దాపురించాయని వెంటనే జిల్లా కలెక్టర్ మైనార్టీ గురుకులాన్ని సందర్శించి అదనపు మరుగుదొడ్లు,స్నానాల గదులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గతంలో బస్వాపురం వద్ద ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని మైనార్టీ గురుకులానికి కేటాయించినప్పటికీ నూతన భవన నిర్మాణం కోసం నిధులు వెచ్చించకపోవడం వలన పనులు ప్రారంభం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, రానున్న బడ్జెట్ లో జిల్లాలోని భువనగిరి,ఆలేరు,చౌటుప్పల్ ప్రాంతాలలోని మైనార్టీ గురుకులాలకు సొంత భవన నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు.అంతేకాకుండా ఈ గురుకులంలో బోధన సిబ్బంది కొరత ఉందని చాలాకాలంగా సిబ్బంది నియమించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.నాన్ టీచింగ్ సిబ్బందికి 12 వేల



జీతం ఇచ్చి 12 గంటలు పనిచేస్తున్నారని శ్రమ దోపిడీ చేయడానికి ఆయన తీవ్రంగా ఖండించారు ఇతర బీసీ సంక్షేమ హాస్టల్లో నాన్ టీచింగ్ సిబ్బందికి 15 వేల జీతం ఇస్తూ మైనార్టీ గురుకులంలో పనిచేసే సిబ్బందికి 12 వేలు ఇవ్వడంలో అంతర్యం ఏమిటని నాన్ టీచింగ్ సిబ్బంది అందరికీ 18 వేల కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులను కలిసి మాట్లాడి ఉన్నప్పుడు అనేక సమస్యలను బృందం దృష్టికి తీసుకువచ్చారు.కంప్యూటర్ ల్యాబ్ లో కంప్యూటర్ల కొరత ఉందని మరికొన్ని కంప్యూటర్లు కేటాయించాలని అదేవిధంగా సెక్యూరిటీ గార్డులు ఇద్దరు మాత్రమే ఉండడం వలన ఎవరికైనా అత్యవస పరిస్థితి వచ్చి విధులకు రాని పరిస్థితులలో సమస్య అవుతుందని అదనంగా ఒక సెక్యూరిటీ గార్డ్ నియమించవలసిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు ఆవాజ్,జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్కే లతీఫ్ ఆవాజ్,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యూసుఫ్ ఆవాజ్,జిల్లా నాయకులు ఎండి సలీం,ఎండి సాజిద్,ఎండి నిహాల్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ఎమ్మెల్యే కుంభం విస్తృత పర్యటన మౌలిక వసతులపై చర్చ

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.12)

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని అంతమ్మ గూడెం,దోతి గూడెం,భీమనపల్లి గ్రామాలలో బుధవారం రోజున ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విస్తృతంగా పర్యటించి,మాలిక వసతులపై చర్చించారు.ఈ సందర్భంగా ఆ గ్రామాలలో పార్టీ నేతలు,ప్రతినిధులు,గ్రామ ప్రముఖులతో సమావేశమై మౌలిక వసతులపై చర్చించారు.మాలిక వసతుల ఏర్పాటును గుర్తించారు.క్రమశిక్షణ ఉల్లంఘించవద్దు-సస్పెన్షన్ ఎత్తివేత పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేస్తున్నట్టు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఇకనుండి ప్రకాష్ రెడ్డి క్రమశిక్షణను ఉల్లంగించకూడదని ఆదేశించారు.ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు తడక వెంకటేష్,రమేష్,పాక మల్లేష్ యాదవ్,మర్రి నరసింహారెడ్డి,సామ మోహన్ రెడ్డి,జగన్ రెడ్డి,తోట శ్రీనివాస్,శ్రీశైలం,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు మెట్టు శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.12)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా (అక్కన్న మాదన్న) శ్రీ వేణుగోపాలస్వామి మరియు ఉమామహేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల (జాతర) సందర్భంగా బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి,మాజీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్,ధర్మకర్త దండెం రవీందర్,మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్,నాయకులు ఆకుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.